

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గుంటూరు పల్నాడు
శుక్రవారం 2 మే 2025 - పేజీలు 8



# అజరామరం... అమరావతి

భారత ప్రధాని నరేంద్ర మోడీ నేడు అమరావతి రానున్నారు. ఐదేళ్ల వైకాపా ప్రభుత్వ పాలనలో విధ్వంసానికి గురైన అమరావతి రాజధాని నిర్మాణానికి ఆయన పునః శంకుస్థాపన చేస్తారు. రాజధానిని రూ. లక్ష కోట్లతో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించేందుకు కూటమి ప్రభుత్వం సకల సన్నాహాలు చేసింది. రాష్ట్ర నలుమూలల నుండి ఈ అద్భుత మహోత్సవాన్ని కనులారా తిలకించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరానున్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. వెలగపూడి సచివాలయ ప్రాంగణం వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభలో లక్షలాదిమంది ప్రజలు పాల్గొననున్నారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. బహిరంగ సభలో ప్రధాని ఎలాంటి వరాలు అమరావతికి ప్రకటిస్తారోనని ప్రజానీకం ఎదురుచూస్తోంది.. ఇప్పటికే అతిథులు, ముఖ్య అతిథులకు రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ఆహ్వానాలు పంపించారు. రేపు సాయంత్రం మూడు గంటల నుండి ప్రధాని మోదీ అమరావతి ప్రాంతంలో కాలు మోపుతారు. రోడ్ షో నిర్వహించే అవకాశం కూడా ఉంది. సభకు తరలివచ్చే ప్రజలకు మంచినీరు, భోజనం వసతులు కల్పించారు. అన్ని జిల్లాల నుండి అమరావతికి ప్రజలను తరలించేందుకు ఆయా జిల్లాల్లోని ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, ఇతర కూటమి నేతలు పెద్ద ఎత్తున సన్నాహాలు చేస్తున్నారు.. భారీగా జన సమీకరణ చేస్తున్నారు..

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

- నేడు అమరావతి రానున్న ప్రధాని నరేంద్ర మోడీ
- రాజధాని పునః నిర్మాణ పనులకు శంకుస్థాపన
- ఘనంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు
- విస్తృత బందోబస్తు
- విద్యుత్ కాంతులతో వెలుగుతున్న అమరావతి
- ప్రధాని మోదీకి ఘనస్వాగతం పలకనున్న కూటమి నేతలు

భారత ప్రధాని నరేంద్ర మోడీ నేడు రాష్ట్ర రాజధాని అమరావతికి వస్తున్నారు. అమరావతి రాజధానిలో లక్ష కోట్ల విలువైన నిర్మాణ పనులకు శంకుస్థాపనతో పాటు ఇప్పటికే పూర్తయిన కొన్ని భవనాలను ఆయన ప్రారంభిస్తారు. ప్రధాని రెండవసారి అమరావతి రాకను పురస్కరించుకుని ఘనంగా స్వాగతం పలికేందుకు కూటమి ప్రభుత్వం భారీగా సన్నాహాలు వెలగపూడి సచివాలయం ప్రాంతంలో పెద్ద బహిరంగ సభను నిర్వహించేందుకు మిగతా 3వ పేజీలో

# రాష్ట్ర అభివృద్ధిలో వెన్నెముకలా నిలిచిన ఉపాధి హామీ పథకం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

'మద్యపానాన్ని నిషేధిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వ పాలకులు... సారాయి సాణువుల మీద కోట్లు కూడబెట్టార'ని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. మద్యం తయారు చేసి, మద్యం అమ్మి, మద్యం మీద వచ్చే ఆదాయంలో దాదాపు రూ.3200 కోట్లు దోచుకున్నట్లు ఇప్పటి వరకూ తేలిందన్నారు. గత ఐదేళ్ల పాలనలో శిథిలమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పంచాయతీరాజ్ నిధులే ప్రాణవాయువులా మారాయని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రాష్ట్ర అభివృద్ధికి వెన్నెముకలా నిలుస్తోందని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద రూ.10,669 కోట్లు ఖర్చు చేశామని, 75.23 లక్షల కార్మికులకు సొంత గ్రామాల్లోనే ఉపాధి కల్పించామని వెల్లడించారు. ఉపాధి హామీ శ్రామికుల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. కండ కరిగించి, రక్తం ధారపోసే శ్రామికుడే లేకపోతే దేశ ప్రగతి ముందుకు సాగదని, దేశ అభివృద్ధిలో భాగమవుతున్న ప్రతి శ్రామికుడికి అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. మే డే సందర్భంగా నేటి నుంచి ఉపాధి హామీ పథకం కూలీలు అనే పేరును... ఉపాధి హామీ శ్రామికులుగా మారుస్తున్నట్లు చెప్పారు. గురువారం మంగళగిరిలో మేడే సందర్భంగా ఉపాధి మిగతా 3వ పేజీలో

- ఉపాధి హామీ శ్రామికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- 75.23 లక్షల మందికి సొంత ఊళ్లలోనే ఉపాధి
- నీటి సంక్షోభ నివారణకు ప్రత్యేక కార్యచరణ
- శిథిలమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పంచాయతీరాజ్ నిధులే ప్రాణంపోశాయి
- మద్యం అమ్మకాల్లో గత పాలకులు రూ. 3200 కోట్లు నొక్కేశారు
- సారాయి సాణువుల మీద కోట్లు కూడబెట్టారు
- ఉపాధి శ్రామికులతో మేడే దినోత్సవ వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్







## శ్రమకు గౌరవం ప్రగతికి పునాది

- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్
- అనేక ప్రాంతాల్లో కార్మిక జండాలు ఎగరేసిన ఎమ్మెల్యే

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



శ్రమకు గౌరవం ఇవ్వడం మన ప్రగతికి పునాది వేయడమేనని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. మే డే సందర్భంగా గురువారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో కార్మిక దినోత్సవ జెండాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్మికుల చెమట చుక్కల నుంచి ఆవిర్భవించిందని తెలిపారు. కార్మిక, కర్షకుల కోసం స్వర్గీయ నందమూరి తారకరామారావు అనేక పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. అదే ఆశయాలతో సీఎం చంద్రబాబు నాయుడు కార్మికుల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం లోని ఆటోనగర్ కార్మికుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. కులకు ఆకలి కష్టాలను తీర్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి 5రూపాయలకే భోజనాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఆటోనగర్‌లో ఉండే కార్మికుల కోసం ఆటోనగర్లో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరామని త్వరలోనే ప్రభుత్వ సహకారంతో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జాగర్లమూడి శ్రీనివాస్, కోటా పిచ్చిరెడ్డి, మహాకాళి నరసింహారావు, రాఘవేంద్ర,జానీ, శీను నాయక్, హుస్సేన్, రబ్బాని, అన్వర్, కొడకల్లా సత్యం, మరియు వివిధ ఆటో స్టాండ్ కార్మికుల అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



రాష్ట్రంలో పేదల సంక్షేమ ప్రభుత్వం కొనసాగుతున్నట్లు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గురువారం గుంటూరు తూర్పు నియోజకవర్గం లోని 13వ డివిజన్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ పాల్గొన్నారు. నిరుపేదల లబ్ధిదారులకు స్థానిక నేతలతో కలిసి పెన్షన్లు ఎమ్మెల్యే నసీర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ పేదలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పెన్షన్ ఒకేసారి నాలుగు వేలకు పెంచి అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. అంతేకాక ఇంటి వద్దకే ఒకటో తేదీ తెల్లవారుజాము నుండి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు సమర్థవంతంగా అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సంకురి శీను, చిన్న బుజ్జి, చల్ల ఆంజనేయ ప్రసాద్, చైతన్య, మీరా, బాజీ, నజీర్, సత్యం, చౌదరి శీను, తదితరులు పాల్గొన్నారు.

## మేడే ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే యరపతినేని





**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా తెలుగుదేశం పార్టీ విభాగం టి.ఎన్.టి.యు.సి ఆధ్వర్యంలో సుమారు యాభై ఆటోలు, వంద బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పిల్లుట్ల రోడ్డులోని షాదీఖానా ఎదురుగా ఏర్పాటు చేసిన టి.ఎన్.టి.యు.సి జెండాను ఎగురవేయడం జరిగింది. అనంతరం షాదీఖానా నందు ఏర్పాటు చేసిన సభలో మేడే గురించి, కార్మికులను ఉద్దేశించి యరపతినేని ప్రసంగించడం జరిగింది. ఈ సందర్భంగా చీరాల పట్టణంలో టిఎన్టిఈసి అధ్యక్షుడు యరగాని వెంకట్ (లడ్డు) ఆధ్వర్యంలో ఎన్నికలకు ముందు ఎన్నికలకు తర్వాత టిఎన్టియుసిని పట్టిష్టపరి చేందుకు తనవంతు కృషిగా కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు, గతంలో 2008 మే 1న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షన జరుపుకున్నామని గత జ్ఞాపకాలు గుర్తు చేశారు, గత ప్రభుత్వం వైసీపీని కోకటి వేళ్లతో సహా మీ అందరి సహకారంతో పీకి పారదవడం జరిగిందని తెలిపారు అంతేకాకుండా వచ్చే సంవత్సరం మే ఒకటో తారీకు నుండి ఒక ఆటో తెలుగుదేశం పార్టీ తరఫున స్పాన్సర్ చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది,కార్మికులకు యరపతినేని ఖాకి డ్రస్సులను పంపిణీ చేసి ఆటో తోలి ఆటో వర్కర్స్ ను ఉత్సహపరిచారు. కార్యక్రమంలో టి.ఎన్.టి.యు.సి నాయకులు, వివిధ హోదాల్లో ఉన్నటువంటి కూటమి నాయకులు, కార్మికులు, మహిళలు పాల్గొన్నారు.

# శ్రమతో సంపద సృష్టిస్తున్న కార్మికులు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి కార్యాలయంలో మేడే వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. కార్మికులు ఎమ్మెల్యేకు ఖాకీ చొక్కాను బహుకరించగా, దానిని ఎమ్మెల్యే ధరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు గళ్ళా మాధవి, అమర్ నాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ బీదా రవి చంద్ర యాదవ్, సింహాద్రి కనకాచారిలు కార్మికులకు స్వీట్లు తినిపించి, శాలువాలు కప్పి "మే డే శుభాకాంక్షలు" తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ... తమ చెమట చుక్కలను రాల్చి జీవనం సాగిస్తూ, పరోక్షంగా సమాజాభివృద్ధిలో భాగస్వాములౌతున్న ప్రతి ఒక్క కష్టజీవికి శుభాకాంక్షలు. తరతరాలుగా కష్టజీవి శ్రమతోనే ఈ

### మేడే వేడుకల్లో ఎమ్మెల్యే గళ్ళా మాధవి

ప్రపంచంలో సంపద సృష్టి జరుగుతున్నదని, మహోన్నతమైన విశ్వమానవ సౌధానికి శ్రమజీవుల త్యాగాలే పునాది రాళ్లని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. కార్మిక కర్షక సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నదని గళ్ళా మాధవి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆటో స్టాండ్ గౌరవ అధ్యక్షులు షేక్ మీరావలి (బుడే) అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో టి. యన్. టి . యూసి నేతలు గుంటుపల్లి శేష గిరి రావు, మదమంచి శ్రీనివాస్, ప్రభు దాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి అమరావతి పర్యటనకు ఏర్పాట్లన్నీ పూర్తి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



అమరావతి రాజధాని పనులు పున:ప్రారంభానికి విచ్చేయనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని మంత్రుల బృందం వెల్లడించింది. ప్రధాని పర్యటన ఏర్పాట్ల పర్యవేక్షణకు నియమించబడిన పయ్యావుల కేశవ్, పి.నారాయణ, కొల్లు రవీంద్ర,నాదెండ్ల మనోహర్ లతో కూడిన మంత్రుల బృందం గురువారం సభా వేదిక ప్రాంగణంలో సంబంధిత అధికారులతో జరుగుతున్న ఏర్పాట్లను సమీక్షించింది. అనంతరం ప్రధాన సభా వేదికను వారు పరిశీలించి తుది దశకు చేరుకున్న ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఈసందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లాడుతూ ప్రధాని పర్యటనకు సంబంధించి ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తయ్యాని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల నుండి ప్రజలు తరలి రానున్నారని వేసవి దృష్ట్యా సభకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారని ఆప్రకారం విస్తృతమైన ఏర్పాట్లు చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. ప్రతి బస్సుకు ఒక ప్రభుత్వ అధికారిని ఇన్చార్జిగా పెట్టడంతో పాటు 25 బస్సులకు ఒక ప్రత్యేక ఇన్చార్జి అధికారిని నియమించి ఎక్కడా ఎటువంటి ఆటకం కలగకుండా సభా స్థలికి చేర్చే విధంగా తగిన ఏర్పాట్లు చేశామని అన్నారు. బస్సులు బయలుదేరే సమయంలోనే ఆల్పాహారం,తాగునీరు,దారి మధ్యలో మధ్యాహ్న భోజనం కల్పించడంతో పాటు సభా ప్రాగణంలో ఏర్పాటు చేసిన వివిధ పార్కింగ్ ప్రాంతాల్లో కూడా భోజన వసతి కల్పించడమేగాక సభానంతరం తిరిగి వారి గమ్యస్థానాలకు బయలుదేరే ముందు రాత్రి భోజనం కూడా అందించడం జరుగుతుందన్నారు. పార్కింగ్ ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య బృందాలను కూడా అందుబాటులో ఉంచామని చెప్పారు. రాజధాని కార్యక్రమం మనది అనే భావన అందరిలో కలిగేలా తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి.నారాయణ మాట్లాడుతూ అమరావతి రాజధాని నిర్మాణానికి 29 గ్రామాల ప్రజలు సుమారు 34వేల ఎకరాలను ఇచ్చారని వారందరినీ ఈకార్యక్రమంలో పెద్దఎత్తున భాగస్వాములను చేస్తున్నామని అన్నారు. అమరావతి రాజధాని నిర్మాణంతో ప్రజల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని ఆదిశగా పెద్దఎత్తున అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే సభా ప్రాంగణంలో ఏర్పాట్లన్నీ పూర్తి కావడం జరిగిందని మంత్రి నారాయణ చెప్పారు. రాష్ట్ర పౌర సరఫరాల శామాత్యులు నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ అమరావతి రాజధాని పనులు పున:ప్రారంభానికి విచ్చేయుచున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడి వారి కార్యక్రమానికి సంబంధించి గతంలో ఎన్నడూ లేని రీతిలో అద్భుతమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని చెప్పారు. అమరావతి రాజధాని మనది అనే భావన అందరిలో కలిగి అన్ని నియోజకవర్గాల నుండి ప్రజలు ఈకార్యక్రమంలో భాగస్వాములు కానున్నారని తెలిపారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖామాత్యులు కొల్లు రవీంద్ర మాట్లాడుతూ అమరావతి రాజధాని నిర్మాణానికి 29 గ్రామాలకు చెందిన రైతులు 34వేల ఎకరాలను స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇస్తే గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మూడు రాజధానుల పేరిట మూడు ముక్కలాట ఆడి అమరావతి రాజధానిని సర్వనాశనం చేశారని అన్నారు. మరలా అమరావతి రాజధాని పనులను తిరిగి ప్రారంభించు కుంటున్నామని తెలిపారు. అనంతరం ప్రధాని సభ ప్రధాన వేదిక,అమరావతి రాజధాని పైలాన్ తదితర ఏర్పాట్లను మంత్రుల బృందం పరిశీలించింది. ఈకార్యక్రమంలో ప్రధాని పర్యటన ఏర్పాట్ల రాష్ట్ర నోడలు అధికారి జి.వీరపాండ్యన్, సియం కార్యదర్శి ప్రద్యుమ్న, గుంటూరు జిల్లా కలక్టర్ నాగలక్ష్మి తదితర అధికారులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీ నూతన రిజిస్ట్రార్‌గా డాక్టర్ పీఎంవీ రావు

**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీ నూతన రిజిస్ట్రార్‌గా డాక్టర్ పీఎంవీ రావు గురువారం ఉదయం అధికారికంగా తన బాధ్యతలను స్వీకరించారు. యూనివర్సిటీ క్యాంపస్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముందుగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం పదవీ బాధ్యతలు చేపట్టారు. రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ పీఎంవీ రావు విజ్ఞాన్స్ యూనివర్సిటీలో గడిచిన 26 సంవత్సరాలుగా పనిచేస్తూ విశేషమైన సేవలను అందించారు. అంతేకాకుండా విద్యా రంగంలో సుదీర్ఘ అనుభవం కలిగి, ఆధునీకరణ, పరిపాలనలో పారదర్శకత, విద్యార్థులకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యాలతో పని చేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పీఎంవీ రావు మాట్లాడుతూ



రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించడం ద్వారా తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. యూనివర్సిటీ లోని అకడెమిక్ మరియు అడ్మినిస్ట్రేటివ్ కార్యకలాపాలను సమన్వయం చేసుకుని సమర్థవంతంగా పనిచేయడానికి కృషి చేస్తానన్నారు. బోర్డు మరియు అకడెమిక్ కౌన్సిల్ సమావేశాల నిర్వహణ, యూజీసీ, ఏఐసీటీఈ, నాక్, ఎన్‌బీఏ వంటి సంస్థలకు ఎప్పటికప్పుడు అవసరమైన సమాచారాన్ని అందిస్తానన్నారు. యూనివర్సిటీ నిబంధనలు, విధానాలు మరియు మార్గదర్శకాలను రూపొందించడంలో ప్రత్యేక పాత్ర వహిస్తానన్నారు. యూనివర్సిటీ నియమ నిబంధనలు, నైతిక విలువలు పాటిస్తూ వర్సిటీను మరింత ఉన్నత స్థానాలకు తీసుకువెళ్తానన్నారు. యూనివర్సిటీను జాతీయ – అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా అభివృద్ధి చేస్తానన్నారు. విద్యార్థుల కోసం నూతన పథకాలు రూపొందించడం, సౌకర్యాలను మెరుగుపరచడానికి మరింత కృషి చేస్తానన్నారు. ఎప్పటికప్పుడు నాన్-టెక్నికల్, అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది నియామకం, శిక్షణ మరియు పనితీరును పర్యవేక్షిస్తానన్నారు. అవసరమైన అకడెమిక్ మరియు నాన్-అకడెమిక్ రికార్డులను నిబంధనల ప్రకారం నిర్వహిస్తానన్నారు. కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధిలో వెన్నెముకలా నిలిచిన ఉపాధి హామీ పథకం

(మొదటి పేజీ తరువాయి)

శ్రామికులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఉపాధి శ్రామికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "గ్రామాలే దేశాభివృద్ధికి పట్టుగొమ్మలు. నాకు పల్లెలు అంటే విపరీతమైన ఇష్టం. గ్రామాలు బాగుండాలని నిరంతరం ఆకాంక్షిస్తాను. శ్రమ విలువ నాకు తెలుసు కాబట్టి ఉపాధి శ్రామికుల విలువ నాకు తెలుసు. కండలు కరిగించేవారు లేకపోతే మన దేశంలో కట్టడాలు ఉండవు, హరితహారాలు ఉండవు, పచ్చదనం ఉండదు. అందుకే శ్రమపడే వారిని ఈ దేశాన్ని నిర్మించే శ్రామికుడిగా గుర్తించాలి. కార్మిక దినోత్సవాన మిమ్మల్ని ఉపాధి కూలీలుగా కాకుండా దేశ నిర్మాణంలో చమటోడ్చే శ్రామికులుగా గుర్తిస్తున్నాం. ఈ రోజు నుంచి మిమ్మల్ని ఉపాధి శ్రామికులుగానే పిలుస్తాం. ఒక ఇంజినీర్, సైంటిస్ట్, డాక్టర్ లు మాత్రమే గొప్ప కాదు. పని చేసే ప్రతి శ్రామికుడు గొప్పే. కండని కరిగించి, రక్తాన్ని ధారపోసే మీ శ్రమ నిజమైన శ్రమ. ఉపాధి శ్రామికులు లేకపోతే రాష్ట్ర నిర్మాణం, దేశ నిర్మాణం ఉండదు. మీకు ఉపాధి కల్పించడం పట్ల సంతోషిస్తున్నాం. పంచాయతీరాజ్ శాఖ తీసుకోవడం వెనుక అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్లడం మినహా ఇతర కారణాలు లేవు. దేవుడి దీవెనలు, అందరి సహకారంతో ప్రస్తుతం ప్రభుత్వాన్ని నడిపే స్థితిలో ఉన్నాం. ఐదేళ్లలో మీకు ఎంత వరకు మద్దతుగా నిలవగలం అనే ఆలోచనతో ముందుకు వెళ్తున్నాం. మూగ జీవాలు ఓట్లు ఇవ్వవు. వాటి వల్ల ఓట్లు రాలవు. మనిషికి దాహం వేస్తే అడగగలడు. మూగ జీవులు అడగలేవు. స్పందన ఉన్నవారికి మాత్రమే మూగ జీవాల రోధన అర్థం అవుతుంది. ఆ స్పందన నాతోపాటు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులందరికీ ఉంది. గజేంద్ర మోక్షంలో విష్ణుమూర్తి గజేంద్రుని రక్షించినట్టు మూగజీవాల దాహార్తి తీర్చేందుకు గ్రామాల్లో నీటి తొట్టెల నిర్మాణం కార్యక్రమం ద్వారా పంచాయతీరాజ్ అధికారులు పూనుకున్నారు.



### ఉపాధి హామీ పథకం ఒక వరం

ఉపాధి హామీ పథకం మన రాష్ట్రానికి, దేశానికి ఒక వరం. ఆంధ్రప్రదేశ్ అప్పుల పాలై, ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయిన పరిస్థితుల్లో పంచాయతీరాజ్ నిధులు రాష్ట్రానికి ప్రాణ వాయువు అయ్యాయి. ఉపాధి హామీ పథకం ద్వారా దాదాపు 46 లక్షల 94 వేల కుటుంబాలు, 75 లక్షల 23 వేల మంది శ్రామికులు వారి సొంత గ్రామాల్లో ఉపాధి పొందుతున్నారు. గత ఆర్థిక సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 24.23 కోట్ల పని దినాలు కల్పించాం. 5,10,000 కుటుంబాలకు 100 రోజులపాటు పని కల్పించాం. గత ఆర్థిక సంవత్సరం రూ.10,669 కోట్లు ఉపాధి హామీ పథకానికి ఖర్చు చేశాం. అందులో రూ. 6,194 కోట్లు వేతనాలకే ఖర్చు చేశాం. ఏ స్థాయిలోనూ లంచాలకు తావు లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం వల్ల గతంలో రూ.150 మించని వేతనాలు ఇప్పుడు రూ.307కి పెంచి ఇవ్వగలుగుతున్నాం. ఈ పనులకు రూ. 4,023 కోట్లు మెటీరియల్ కోసం ఖర్చు చేశాం. ఉపాధి శ్రామికుల కష్టం గ్రామాభివృద్ధికి బాటలు వేస్తోంది.

### పల్లెల్లో పండగ వాతావరణం

పల్లెల్లో పండగ వాతావరణం మధ్య ఉపాధి పనులను ముందుకు తీసుకువెళ్లాలన్న లక్ష్యంతోనే పల్లెల్లో ఉపాధి పనులకు పల్లె పండుగ అని నామకరణం చేశాం. పల్లె పండుగ నిజంగా పల్లెల్లో పండుగ వాతావరణం తీసుకువచ్చింది. పల్లె పండుగ ద్వారా ఇప్పటి వరకు రూ. 377.37 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 21,564 గోకులాలు పూర్తి చేశాం. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి పశువుకీ నీడ కల్పించడం వల్ల ప్రతి రైతుకీ అదనంగా నెలకి రూ. 4,200 ఆదాయం లభిస్తోంది. ఉపాధి శ్రామికుల కష్టం ఫలితంగా గ్రామాల్లో 13,500 పశువుల తొట్టెలు, రూ. 60.75 కోట్లు ఖర్చుతో పూర్తి చేశాం. అందుకు ప్రతి శ్రామికుడికీ అభినందనలు తెలియజేస్తున్నాం. మీ శ్రమ ఫలితంగా రూ. 317.91 కోట్ల ఖర్చుతో 63,582 ఎకరాల్లో పండ్ల తోటలు పెంచాం. ఈ కార్యక్రమం ద్వారా ఎకరాకి రూ. 50 వేల ఆదాయం లభిస్తుంది. రూ.1800 కోట్ల వ్యయంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు పూర్తి చేశాం. ఈ ఏడాది మరో 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించబోతున్నాం. డోలీ మోతలు మినహా అంబులెన్స్ సైరన్ వినిపించని గ్రామాల్లో కూడా రోడ్లు పడ్డాయంటే దాని వెనుకా ఉపాధి శ్రామికుల శ్రమ దాగి ఉంది. ఉపాధి శ్రామికుల సంక్షేమం, అభివృద్ధిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకారంతో కూటమి ప్రభుత్వం బలంగా ముందుకు తీసుకువెళ్తుంది. గౌరవ ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి సహకారంతోనే మీ మోముల్లో ఆనందం చూడగలుగుతున్నాం.

### ఒకే రోజు కోటి మంది ఉపాధి శ్రామికులకు బీమా

పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణ తేజ మొగల్తూరు పర్యటనకు వెళ్లిన సమయంలో ఉపాధి శ్రామికులకు ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా పథకం లేదన్న విషయాన్ని గుర్తించారు. ఉపాధి పనుల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి ఎలా న్యాయం చేయాలో అర్థం కాని పరిస్థితుల్లో ఒకే రోజు కోటి మంది ఉపాధి శ్రామికులకు ప్రధాన మంత్రి సురక్ష యోజన, జీవన జ్యోతి యోజన పథకాల కింద బీమా నమోదు చేశాం. తద్వారా ప్రమాదవశాత్తు పనిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షల భరోసా లభిస్తుంది. వేసవిలో ఉపాధి శ్రామికులు ఉపాధి పనులు ఉదయం 11 గంటల లోపు ముగించేలా చూసుకోండి. నిర్దేశిత పనులు మిగిలి ఉంటే సాయంత్రం 4 గంటల తర్వాత కొనసాగించండి. ఎండ తీవ్రంగా ఉంటే నీడ పట్టున ఉండడానికి ప్రయత్నం చేయండి. పని ప్రదేశాల్లో ఫస్ట్ ఎయిడ్ బాక్సులు, ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలి. ప్రభుత్వం నిర్దేశించిన మేరకు ఉపాధి శ్రామికులకు రోజుకి రూ. 307 వేతనం అందేలా అన్ని చర్యలు చేపట్టాం. ఉపాధి హామీ వేతనాలు దేశంలోనే మొట్టమొదటి సారి పెంచుతూ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఉపాధి హామీ సిబ్బంది సంక్షేమం కోసం కూడా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సిబ్బందికి రూ.3 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు బీమా సౌకర్యం కల్పించేందుకు ఎస్.బి.ఐ. తో ఒప్పందం కుదుర్చుకున్నాం. ఒక పార్టీ అధినేతగా కార్యకర్తలు దురదృష్టవశాత్తు మరణిస్తే రూ.5 లక్షలు బీమా వచ్చే ఏర్పాటు చేశాం. దేశ నిర్మాణంలో భాగస్వాములైన ఉపాధి సిబ్బంది సంక్షేమం కోసం ఆలోచించి ఈ బీమా ఒప్పందాన్ని చేశాం. ప్రధాని మోదీ నిర్దేశకత్వం, దార్శనికత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నడుస్తున్న మన కూటమి ప్రభుత్వం ఉపాధి శ్రామికుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తోంది. ఉపాధి శ్రామికులు ఇచ్చిన స్ఫూర్తితో ఈ ఏడాది కూడా 27,500 గోకులాలు నిర్మిస్తాం. 1,55,000 ఎకరాల్లో ఫారం పాండ్లు పూర్తి చేస్తాం. లక్ష ఎకరాల్లో పండ్ల తోటలు, మరో 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, 500 కిలోమీటర్ల మేర డ్రైనేజీలు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

### నీటి సంక్షోభం నివారణకు వార్ రూమ్

రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయి. ప్రకాశం, అనంతపురం, పల్నాడు జిల్లాల్లో నీటి ఎద్దడి తీవ్రంగా ఉంటే, గోదావరి, శ్రీకాకుళం జిల్లాల్లో నీరు లభ్యత సక్రమంగా ఉన్నా కలుషితంగా మారిపోయాయి. అవనిగడ్డ, బందరు ప్రాంతాల్లో భూగర్భజలాలు ఉప్పు నీటిగా మారిపోయాయి. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో రక్షిత మంచినీరు చాలా ప్రాధాన్యం అయిపోయింది. జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు అందించాలంటే దాదాపు రూ.87 వేల కోట్లు ఖర్చవుతాయని అంచనాతో ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపించాం. వాళ్లు పరిశీలించి ఇప్పటి వరకు రూ. 29 వేల కోట్లకు అనుమతులు ఇచ్చారు. పూర్తి స్థాయిలో పనులు చేయాలంటే ఇంకో రూ.57 వేల కోట్లు అవసరం. అనివార్య కారణాల వల్ల కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వలేని పరిస్థితుల్లో ఉంటే ఏం చేయాలి అన్న దానిపై పంచాయతీ రాజ్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించాం. నీటి సంక్షోభాన్ని అధిగమించడానికి వార్ రూమ్ ఏర్పాటు చేశాం. ఎన్నికల్లో గెలవడానికి రాజకీయ పార్టీలు ఏ విధంగా వార్ రూమ్ ఏర్పాటు చేస్తాయో... పంచాయతీ రాజ్ శాఖ బలంగా పనిచేయడానికి వార్ రూమ్ ఏర్పాటు చేశాం. పల్లెల్లో పనులు ఎలా జరుగుతున్నాయి? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా..? నీటి ఎద్దడి పరిస్థితి ఏంటి..? వర్షపు నీటిని ఎలా ఆదా చేయాలి వంటి వాటిపై చర్చించాం.

### వర్షపు నీటిని ఒడిసి పట్టడంపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి

వర్షపు నీటిని వృథా చేయకూడదు. వర్షపు నీటి సేకరణపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి. ప్రతి ఇంటికి, కమ్యూనిటీ భవనాలకు వర్షపు నీటి హార్వెస్టింగ్ పద్ధతులు ఏర్పాటు చేయాలి. తాగు నీటి అవసరాల కోసం, భవిష్యత్తు తరాల కోసం నీటి నిల్వను పెంచేలా చర్యలు తీసుకోవాలి. ఉపాధి హామీ పథకం ద్వారా వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ప్రతి గ్రామంలో ఫిల్టర్ బెడ్లను పరిశీలించి, అవసరమైన మరమ్మత్తులు చేసి శుద్ధమైన నీటిని ప్రజలకు అందిస్తాం. ఆర్వో ప్లాంట్లు సక్రమంగా పని చేస్తున్నాయా.? లేదా అనే విషయాన్ని క్షేత్ర స్థాయిలో అధికారులు పరిశీలించాలి. వాటర్ టెస్టింగ్ ల్యాబ్స్ ద్వారా నీటి నమూనాలను పరీక్షించి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలి. వేసవిలో నీటి కొరత రావచ్చు... ముందుగానే గుర్తించి తగిన ఏర్పాట్లు చేయాలి. వాటర్ వార్ రూమ్ లను స్టేట్ ఆర్ డబ్ల్యూఎస్ హెడ్ క్వార్టర్స్, జిల్లా కలెక్టరేట్లలో ఏర్పాటు చేసి ప్రతి రోజు నీటి అందుబాటు, నీటి సరఫరా పర్యవేక్షించాలి. అవసరమైతే నీటి ట్యాంకర్ల ద్వారా తాగునీటిని ప్రతి ఇంటికి సరఫరా చేయాలి. ప్రతి ఒక్కరు బాధ్యతగా నీటిని వినియోగించాలి. నీటి పరిరక్షణపై పాఠశాల, కాలేజీ విద్యార్థులతో అవగాహన ర్యాలీలు, ప్రచారాలు చేయిస్తాం. ప్రకృతి నుంచి వచ్చే ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టుకుంటాం. వేసవిలో విద్యార్థులకు, యువతకు నీటి సంరక్షణలో అవగాహనా కార్యక్రమాల్లో భాగం చేస్తాం. వారికి వేసవి ఇంటర్న్ షిప్ ద్వారా గౌరవ వేతనాలు, సర్టిఫికెట్లు ఇచ్చి ప్రోత్సహిస్తాం. నీటి సంరక్షణ, నీటి వనరుల పర్యవేక్షణ తాగునీటి సమస్యలను ఎదుర్కొనే ప్రక్రియలో వీరి సహకారం తీసుకుంటాం. 13,326 పంచాయతీలు బాధ్యతగా పన్ను కడితే మన ప్రాథమిక అవసరాలు మనమే తీర్చుకోగలుగుతాం" అని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణతేజ, ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. సంచాలకులు షణ్ముఖ్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కార్మికుల శ్రేయస్సు కోసం చంద్రబాబు కృషి

**మన్నవ మోహనకృష్ణ వెల్లడి**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** మే డే సందర్భంగా గుంటూరు గుజ్జనగుండ్ల సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన త్రినేత్ర ఆటో యూనియన్ స్టాండ్‌ని, కార్మికుల దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ. గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తినేత్ర ఆటో యూనియన్ ప్రెసిడెంట్ వంగపాటి నవీన్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... కార్మికుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని, పరిశ్రమంలో పనిచేసే ప్రతి కార్మికుడి భద్రతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. కార్మికుల హక్కులను కాపాడే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వ పాలకులు కార్మికుల సమస్యలను పట్టించుకోవడంలో కాలయాపన చేసి కార్మికులను నడిరోడ్డున పడేశారన్నారు. దేశ, రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికుల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భీమా సదుపాయాలను కల్పిస్తుందని మన్నవ మోహనకృష్ణ అన్నారు.

# అజరామరం అమరావతి

(మొదటి పేజీ తరువాయి)

అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రాష్ట్ర నలుమూలల నుండి సుమారు ఐదు నుండి ఆరు లక్షల జనం హాజరవుతారని అధికారులు అంచనా సభకు వచ్చే పార్టీ నాయకులు, ప్రజలకు తెదేపా, జనసేన, భాజపా నాయకులు సంయుక్తంగా కలిసి విస్తృత ఏర్పాట్లు చేశారు. దూర ప్రాంతాల నుండి సభకు తరలివచ్చే ప్రజలను దృష్టిలో ఉంచుకొని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంచి నీరు, భోజనంతో పాటు ఇతర వసతులను ఇప్పటికే అన్ని జిల్లాల నుంచి జనాన్ని సమీకరించి సభకు తరలించే బాధ్యతను ఆయా జిల్లాల్లోని ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలకు , ఇతర కూటమి నేతలకు గత రెండు రోజుల నుంచి కోస్తా జిల్లాల్లోని ఎమ్మెల్యేలు జన సమీకరణ పై దృష్టి సభకు తరలి వచ్చేందుకు వీలుగా ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు బస్సులు, ఇతర వాహనాలను సభకు తరలివచ్చే జనాల కోసం ఏర్పాట్లు చేశారు. అన్ని జిల్లాల్లో డ్వాక్రా మహిళలను సభకు తరలి వచ్చేలా ఆదేశాలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమరావతి చేరుకోగానే నిర్దేశించిన ప్రాంతాల్లో శంకుస్థాపనలు, పూర్తిగా నిర్మితమైన భవనాలను ప్రారంభించే విధంగా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు విస్తృత ఏర్పాట్లు అనంతరం వెలగపూడి సచివాలయానికి సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రజలను ఉద్దేశించి ఇందుకోసం అధునాతనమైన వసతులతో విస్తృతమైన వేదికను అధికారులు సిద్ధం ఇప్పటికే రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సభా ప్రాంగణాన్ని పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు ప్రధాని పర్యటన అమరావతిలో నభూతో నవ్వతి అనే రీతిలో సాగుతుంది. అమరావతిలో ప్రపంచ స్థాయిలోనే అత్యున్నతమైన క్రికెట్ స్టేడియాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుకు నాంది పలక బోతున్నారు. ప్రధాని మోదీ రాకను పురస్కరించుకొని గత వారం నుండి రాష్ట్రస్థాయిలోని అధికారులు, రాష్ట్ర, కేంద్ర మంత్రులు అమరావతిలో మకాం వేసి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు రేపటి సభకు సంబంధించి అతిధులు, ముఖ్య అతిథులకు, రాష్ట్రంలో కీలకమైన నేతలకు, ప్రముఖులకు, ఆహ్వానాల రూపంలో ఇప్పటికే వర్తమానాలను పంపించారు. అతిథులకు ఆహ్వానాలు అందించిన వారిలో రాష్ట్ర మంత్రులు. ప్రభుత్వంలో ఉన్న ఐఏఎస్ పెద్దలు ఉన్నారు. ప్రధాని పర్యటన దృష్ట్యా ఇప్పటికే కేంద్ర బలగాలు అమరావతికి చేరుకున్నాయి. ప్రధాని అత్యున్నత సెక్యూరిటీ విభాగం అధికారులు అమరావతిలో పర్యటించి ప్రధాని శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసే ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించి. సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ప్రధాని సభా ప్రాంగణం నేటి ఉదయం నుంచి కేంద్ర బలగాల చేతుల్లోకి వెళ్లిపోనుంది. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున పోలీస్ , సి అర్ పి, ఆక్టోపస్ బలకాలను అమరావతి ప్రాంతానికి తరలించింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలను జరగకుండా అమరావతి చుట్టూ రాష్ట్ర పోలీస్ బలగాలు పహారా కాస్తున్నాయి. ప్రజలు అమరావతి శంకుస్థాపన ను. కనులారా వీక్షించేందుకు సభా ప్రాంగణం వద్ద పెద్ద ఎత్తున ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే ప్రజలు, వాహనాలు,. ట్రాఫిక్ కష్టాలు లేకుండా స్టాండింగ్ చేసేందుకు ఇప్పటికే పోలీస్ అధికారులు ఏర్పాట్లు చేశారు. దూర ప్రాంతాల నుండి తరలివస్తున్న ప్రజలు, వాహనాలకు ట్రాఫిక్ మళ్లించారు. ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేశారు. అమరావతి శంకుస్థాపన నిర్మాణానికి తరలివస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి ఘన స్వాగతం పలికేందుకు రాజధాని పరిసర ప్రాంతాల్లో పెద్ద పెద్ద ఆకర్షణీయమైన ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. గురువారం రాత్రి నుంచి ఫ్లడ్ లైట్ , వెలుగుల మధ్య అమరావతి దేదీప్యమానంగా వెలుగొందుతోంది. ప్రధాని సభలో ఎలాంటి వరాలు అమరావతికి ప్రకటిస్తారు అని ఉత్కంఠతతో ప్రజలు ఎదురుచూస్తున్నారు. ప్రధాని అమరావతికి వరాల జల్లు కురిపించే అవకాశం ఉందని కూటమి నేతలు భావిస్తున్నారు. ఈసారి అమరావతి నిర్మాణాన్ని రెండున్నర సంవత్సరాలలోగా పూర్తి చేయాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం ఉంది.

# వాడ వాడలా ఘనంగా మేడే వేడుకలు




పెదకాకాని : మండల కేంద్రమైన పెదకాకాని సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 139 వ,మేడే ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ ప్రాంతాలలో సిపిఐ ఎఐటియుసి జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పెదకాకాని సిపిఐ గ్రామ కార్యదర్శి పాటిబండ్ల దేవిద్రాజు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న గుంటూరు జిల్లా ఏఐటీయూసీ నాయకులు పుప్పాల సత్యనారాయణ,జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొల్లి రంగారెడ్డిలు మాట్లాడుతూ చికాగో నగరంలో పోలీసుల ధమన కాండలో ఐదుగురు కార్మికులపై జరిపిన కాల్పులలో మృతి చెందిన కార్మికుల రక్తంతో చొక్కా తడిపి ఇదే ఎర్రజెండా శ్రమ జీవులకు అండగా ఉంటుందని నినాదాలు ఇస్తూ కార్మికులు మరణించారని, ఆరోజును ప్రపంచమంతా శ్రమజీవుల పండుగగా మే ఒకటో తేదీ ప్రపంచమంతా పండుగ జరుపుకుంటారని అన్నారు.ఆ రోజు నుండి ప్రపంచవ్యాప్తంగా రోజుకు గం 8ల పని దినాలు ప్రారంభించబడ్డాయని, కార్మికుల సొంత పనులు చేసుకొనటానికి ఎనిమిది గంటలు,రెస్ట్ తీసుకుం టానికి ఎనిమిది గంటలుగా ఒక రోజులో ఉండే 24 గంటలను భాగించటం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి, బుల్ల బాబురావు రామిశెట్టి శ్రీనివాసరావు, షేక్ బాజీ,దానబోయిన సాంబశివరావు,బొట్టు శ్రీనివాసరావు,సకిల్,ఓగ్గు కోటేశ్వరరావు,గోపి, సుబ్బారావు, దర్శి లింగారావు, ఈశ్వరరావు, నరసింహారెడ్డి, గోపిరెడ్డి,వెంకటప్ప రెడ్డి, బాసీదు,ఎన్.సత్యనారాయణ, జి.శ్రీనివాసరావు,కె. వెంకటేశ్వరరావు, సాగర్, బుడే తదితరులు పాల్గొన్నారు.

సత్తెనపల్లిలో : పట్టణంలో గురువారం ప్రపంచ కార్మిక దినోత్సవం అయిన 139వ"మేడే" కార్య క్రమాన్ని ఎ.ఐ.టి.యు.సి. నియోజకవర్గ కమిటీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. అమరావతి బస్ స్టాప్ వద్ద ఉన్న



ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఎ.ఐ.టి.యు.సి. ఆధ్వర్యంలో పతాకాన్ని విశ్రాంత లెక్చరర్ ఆర్. శేషయ్య జరిపారు. ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు శివారెడ్డి, పిడబ్ల్యుడి వర్క్ షాప్, కెనాల్స్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద సీనియర్ నాయకులు ఎన్.జె. సి విశ్రాంతి ఉద్యోగి ఎస్.కె సుభాని ఎఐటియుసి జండాలను ఆవిష్కరిం చారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు, కంబాల.శ్రీనివాస్, ఏఐటియుసి సత్తెనపల్లి నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు , న్యాయవాది,నరిశేటి వేణుగోపాల్, ఎస్ .టి. యు. కార్యనిర్వహణ అధ్యక్షులు ఎస్. ఎం. సుభాని, సిపిఐ సత్తెనపల్లి నియోజకవర్గ సహాయ కార్యదర్శి వల్లెం లక్ష్మీ చెన్నకేశవరావు, ,ఏపీ ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సత్తెనపల్లి నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు డి .ఆర్. మస్తాన్, ఎస్ టి యు జిల్లా నాయకులు ఎస్ ఎం రహిమాన్, కె. సురేష్, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు చిలక అగస్టీన్, కె వీరాంజనేయులు, ప్రేమ్ కుమార్, ఏడుకొండలు, యువజన సంఘం జిల్లా నాయకులు కంబాల ఆనంద్, ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు,రమణారెడ్డి, జి భాస్కర్, కిరణ్, యలమంద, ఎన్.బి.కె సాహెబ్, డీ.ఎస్.బి హుస్సేన్, జోహార్ లా, కరిముల్లా, కెనాల్స్ యూనియన్ నాయకులు ఏం .మరియదాసు, యు. శ్రీనివాసరెడ్డి, బ్రహ్మానందం, మేరియల్ ,కే వెంకటేశ్వర్లు, ప్రకాష్, ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ నాయకులు మురళి, బిక్షం, కొండలు, ఆటో యూనియన్ నాయకులు ఆర్ బాబు, మాబు,రమేష్ ,మరియదాస్ , కెనాల్స్ యూనియన్ నాయకులు పెద్దబ్బాయి,శ్రీనివాసరావు, నాంచారమ్మ,జెర్సీ, ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.



దుగ్గిరాల : దుగ్గిరాల మండలంలోని పలు గ్రామాల్లో గురువారం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. దుగ్గిరాల రైలిపేటలో సిఐటియు ఆధ్వర్యంలో విశ్రాంత భవనం సుందరయ్య బొమ్మ వద్ద పసుపు కోట్ల కార్మికులతో సిఐటియు జెం డాని ఎగురవేశారు .తుమ్మపూడి, చిలువూరు, మంచికలపూడి తదితర గ్రామాల్లో సిపిఎం పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు నాయకులు ఈమని అప్పారావు, జెట్టి బాలరాజు, ఎన్. యోగేశ్వరరావు ,జి. శ్రీనివాసరావు, జి.ప్రసాద్,పసుపులేటి శ్రీనివాసరావు, పసుపులేటి వెంకటేశ్వ రరావు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

**వినుకొండలో :** కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం (మేడే)



సందర్భంగా వినుకొండ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద టిఎన్ టియుసి కార్యాలయంలో గురువారం ఉదయం జరిగిన మే డే వేడుకల్లో చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరై కార్మిక సంఘం జెండా ఆవిష్కరణ చేసి కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కార దిశగా సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. కార్మికులకు ఇన్సూరెన్స్, వైద్య సదుపాయాలు అనేక సమస్యలను అధికమించేందుకు ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గత వైసిపి ప్రభుత్వం కార్మికులను మోసం చేసిందని, కార్మిక హక్కులను కాలరాస్తూ కార్మిక సంక్షేమ బోర్డు నిధులను పక్కదో పట్టించి కార్మికులకు తీరని అన్యాయం చేసిందన్నారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం నుండి అధికంగా నిధులు ఇచ్చి ఆదుకోవాల్సిది పోయి కార్మిక సంక్షేమ బోర్డు నిధులు కాజేసి కార్మిక కుటుంబాలకు గత వైసిపి ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందన్నారు. కార్మికుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు అనేక పథకాలు తీసుకొస్తున్నారని, ఎన్డీఏ ప్రభుత్వం కార్మికులకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కన మల్లికార్జునరావు, జనసేన నాయకులు కొణిజేటి నాగ శ్రీను రాయల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సత్తెనపల్లి : సంపదలకు మూలం కార్మికుల స్వేదం.. శ్రామికుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం.. అని స్థానిక శాసనసభ్యులు కన్నా



లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి పట్టణం, వడ్డవల్లి సెంటర్, పోలేరమ్మతల్లి గుడి వద్ద భవన కార్మికుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండాను ఆవిష్కరించారు. కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి పోరాడి సాధించిన రోజే మే డే.. శ్రామికులే అభివృద్ధిలో అసలైన భాగస్వాములు.. కూటమి ప్రభుత్వ పాలనలో కార్మికులు, కర్షకుల అభ్యున్నతికి కృషిచేస్తున్నాం.. వారికి అన్ని విధాల అండగా నిలుస్తున్నాం... కార్మిక సోదర, సోదరీమణులకు ఎమ్మెల్యే కన్నా అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఎ.ఐ.టి.యు.సి ఆద్వర్యంలో....**

ప్రపంచ కార్మిక దినోత్సవం అయిన 139వ మేడే కార్యక్రమాన్ని ఎ.ఐ.టి.యు.సి.నియోజకవర్గ కమిటీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సత్తెనపల్లి –అమరావతి బస్ స్టాప్ వద్ద ఉన్న ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఎ.ఐ.టి.యు.సి. ఆధ్వర్యంలో పతాకాన్ని విశ్రాంత లెక్చరర్ ఆర్. శేషయ్య, ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు శివారెడ్డి, పిడబ్ల్యుడి వర్క్ షాప్.. కెనాల్స్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద సీనియర్ నాయకులు ఎన్.జె. సి విశ్రాంతి ఉద్యోగి ఎస్.కె సుభాని ఎఐటియుసి జండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు కంబాల.శ్రీనివాస్, న్యాయవాది నరిశేటి వేణుగోపాల్, ఎస్. ఎం. సుభాని, వల్లెం లక్ష్మీ చెన్నకేశవరావు, డి .ఆర్. మస్తాన్, ఎస్ ఎం రహిమాన్, కె. సురేష్, చిలక అగస్టీన్, తదితరులు పాల్గొన్నారు.

**సిపిఎం ఆధ్వర్యంలో....**

మేడే సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో సత్తెనపల్లి మండలం, రెంటపాళ్ళ, ఫణిదం,గుడిపూడి,నందిగామ, కందులవారిపాలెం, భీమవరం గ్రామాల్లో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం సిపిఎం నాయకులు పెండ్యాల మహేష్ మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో రావూరి పూర్ణచంద్రరావు, మక్కపాటి నరసింహారావు, జై భగత్, ఎం వెంకటేశ్వర్లు, మంద వేణు, వంగర తులసీరామ్, షేక్ హుస్సేన్నా, బి రామారావు, మకపాటి శివరావు, అనూష, దుగ్గి నాగేశ్వరరావు, షేక్ వీరబ్రహ్మం, పిలకతుపు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

**సత్తెనపల్లిలో పెన్షన్లు పంపిణీలో పాల్గొన్న కన్నా.**

పట్టణంలో శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ గురువారం ఇంటి ఇంటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు సత్తెనపల్లి పట్టణంలోని 18వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇంటి ఇంటికి వెళ్లి కన్నా పంపిణీ చేశారు.

**ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమంలో....**

సత్తెనపల్లి మండలం, రెంటపాళ్ళ గ్రామంలో శ్రీ అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వర స్వామి వారి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వోజ్ పింఛన్ల పంపిణీ ఘనత కూటమి ప్రభుత్వానిదే



గుంటూరు : గతంలో ఎన్నడూ లేనివిధంగా సామాజిక పింఛన్ల పంపిణీలో కూటమి ప్రభుత్వం విప్లవ త్మాక మార్పులు తీసుకొచ్చిందని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. గత చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా సామాజిక పింఛన్లు నెలకు 4 వేల రూపాయలు మొదటి తారీఖునే కూటమి ప్రభుత్వం నిబద్ధతతో పంపిణీ చేస్తుందన్నారు. గురువారం తెల్లవారుజామునుంచే సచివాలయం సిబ్బందితో కలిసి కూటమి నేతలు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఒక నెల పింఛన్ తీసుకోకపోతే వచ్చే నెల ఇచ్చేవారు కాదన్నారు. అలాగే పెన్షన్ తీసుకుంటున్న భర్త చనిపోతే ఆ పెన్షన్ భార్యకు ఇవ్వటానికి సంవత్సరాలు గడిపేవాళ్ళన్నారు. ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవని భర్త చనిపోయిన తరువాత నెలకే భార్యకు పింఛన్ ఇచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పారదర్శక , జవాబుదారీతన పాలనతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్రంలో సూపరిపాలన సాగుతుందన్నారు. అభివృద్ధి – సంక్షేమం రెండు కళ్లుగా సాగుతున్న కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఆళ్ళ హరి అన్నారు. కార్యక్రమంలో జనసేన నగర కార్యదర్శి మెహబూబ్ బాషా , టీడీపీ యువ నాయకులు చింతకాయల వెంకట సాయి , బీజేపీ నేత అప్పిశెట్టి రంగా , సచివాలయం సిబ్బంది వరలక్ష్మి, బ్రాహ్మణి , ప్రభ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



బొల్లాపల్లి మేజర్ న్యూస్ : ఇంటింటి పింఛన్ల పంపిణీలో భాగంగా గురువారం బొల్లాపల్లి మండలం పేరూరు పాడు గ్రామంలో చేపట్టిన NTR భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు పాల్గొన్నారు. పింఛన్లు ఉద్దేశించి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రూ. 4 వేలు పెంచి ప్రతినెల ఉదయం 6 గంటల నుండి పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన స్పష్టం చేశారు. ఊరికి సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని తక్షణమే పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పెంపసాని నాగేశ్వరరావు అద్దలపూడి శ్రీనివాసరావు బొప్పూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ పంపిణీ చేసిన దాసరి కోటేశ్వరరావు

అవ్వా తాతలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణి జరిగింది. బొల్లపల్లి మండలం వెల్లటూరు, కాలనీలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర, సెల్ ఉప అధ్యక్షుడు దాసరి కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఎలాక్షన్ కి ముందు మాట ప్రకారం వికలాంగులకు 6000/-,వితంతువులకు, వృద్దులకు 4000 శాసన సభ్యులు చీఫ్ విప్ జీ.వి.ఆంజనేయులు మాట చెప్పున ప్రతి నెల 1వ తేదిన ఫింఛన్ పంపిణి చేసినందుకు ఆయనకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వెల్లటూర్ సచివాలయం సిబ్బంది వెల్లటూరు సర్వే కిరణ్ కుమార్ పల్లమీసాల రామయ్య, మేడేపల్లి శాసయ్య మేడేపల్లి నాగేశ్వరరావు,పల్ల మీసాల



వేంకట్ రావు, మేడేపల్లి పెద్ద దావీదు, చెన్నూరి గురవయ్య, మేడేపల్లి సింహాద్రి,పెద్దిటీ ఈస్సాకు, మేడేపల్లి ప్రభాకర్,మాడేపల్లి సుబ్బారావు, మేడేపల్లి సన్నాలు తదితరులు పాల్గొన్నారు.

## డి వైన్ హెల్త్ కేర్ ప్లేస్ మెంట్ డ్రైవ్ -2కె25 కు విశేష స్పందన



**గుంటూరు సిటీ, మెజర్ న్యూస్ :**
స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో గురువారం డి వైన్ హెల్త్ కేర్ నెల్లూరు, ఒమేగా హెల్త్ కేర్ వారు సంయుక్తంగా నిర్వహించిన వర్చ్యువల్ క్యాంపస్ ప్లేస్ మెంట్ డ్రైవ్-2కె25 ఇంటర్వ్యూలకు వివిధ కళాశాలల నుంచి 67 మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి. నాగభూషణం తెలియ చేశారు. ఈ కార్యక్రమానికి డి వైన్ హెల్త్ కేర్ నెల్లూరు కో ఫౌండర్ విజయన్ శేఖర్ విద్యార్థులకు ట్రైనీ మెడికల్ కోడర్ ఉద్యోగాల కొరకు ఆన్ లైన్ ద్వారా ఇంటర్వ్యూ నిర్వహించారు. ఎంపికైన వారికి 15 రోజులలో జాబు ఆఫర్ పంపనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్. మధుసూదన, పాల్గొని డి వైన్ హెల్త్ కేర్ నెల్లూరు కో ఫౌండర్ విజయన్ శేఖర్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ పి. సీతారామయ్య , డాక్టర్ ఎ. ప్రత్యూష ప్లేస్ మెంట్ సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ డి.బ్రహ్మ శ్రీనివాస రావు, సభ్యులు పాల్గొన్నారు.

# 3న ఎస్ఆర్ఎంలో గ్రామీణ మహిళలకు మెషినరీ పంపిణీ

## ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

**మంగళగిరి, మేజర్ న్యూస్:**
కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ గా పరిగణించే సేవా కార్యక్రమాల్లో భాగంగా ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ గ్రామీణ మహిళల ఆర్థికాభివృద్ధికి తన వంతు సహకారం అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంది. మహిళల స్వయం ఆర్థిక స్వావలంబనకు దోహదపడే పథకాల ద్వారా మహిళల్ని ప్రోత్సహించేందుకు నడుం బిగించింది. ఇందులో భాగంగా ఈనెల 3న ఎంపీక చేసుకున్న మహిళలకు వివిధ రకాల మెషినరీని అందించనుంది. మొత్తం రూ.72 లక్షల విలువైన యంత్రాలను మహిళల కోసం సిద్ధం చేసింది. శనివారం సాయంత్రం యూనివర్సిటీ ఆడిటోరియంలో జరుగనున్న కార్యక్రమంలో వీటిని పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రివర్యులు మరియు గుంటూరు ఎంపీ



డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. యూనివర్సిటీలోని ఎంటర్ ప్రెన్యూర్ అండ్ ఇన్నోవేషన్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో ఈ ఏడాది సీఎస్ఆర్ ప్రోగ్రామ్ ప్రారంభమైంది. తుళ్లూరు, తాడికొండ, తాడేపల్లి, మంగలి, విజయవాడ అర్బన్ మండలాలతో పాటు తూర్పుగోదావరి జిల్లా సఖినేటిపల్లి మండలాలకు చెందిన 1500 మంది మహిళలకు స్వయం ఆర్థిక స్వావలంబనకు దోహదపడే వివిధ పనుల్లో శిక్షణ అందించారు.

ఇందులో సమగ్రంగా శిక్షణ పొందిన మహిళలు అంకుర సంస్థలుగా ఏర్పడ్డారు. వీటిలో 100 అంకుర సంస్థలను ఎంపిక చేసి వీరికి వివిధ రకాల వస్తువుల ఉత్పత్తికి సంబందించిన యంత్రాలను పంపిణీ చేయడానికి యూనివర్సిటీ ఏర్పాట్లు చేసింది. సోలార్ డ్రయ్యర్ యూనిట్లు, రవ్వ మేకింగ్ మెషీన్లు, గ్రైండర్లు, శానిటరీ ప్యాడ్స్ మేకింగ్ మెషీన్లు, బాటిల్ మేకింగ్ మెషీన్లు వంటివి 8 రకాల యంత్ర సామాగ్రి పంపిణీ జేసీ వాటిలో ఉన్నాయి. ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా గుంటూరు పార్లమెంటు సభ్యులు మరియు కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ హాజరవుతున్నారు.

# ప్రధాన మంత్రి పర్యటనకు తమ వంతు బాధ్యత నెరవేరుస్తున్నాం

## నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్:**
దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమరావతి పర్యటనకు సంబంధించి గుంటూరు నగరపాలక సంస్థ ప్రజారోగ్య సిబ్బంది, వివిధ విభాగాల అధికారులు ఎప్పటికప్పుడు కేటాయించిన పార్కింగ్, మెయిన్ డయాస్ ప్రాంతాల్లో పారిశుధ్య పనులను ప్రణాళికాబద్దంగా చేస్తున్నారని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. గురువారం అమరావతిలో విధులు నిర్వహిస్తున్న నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బందితో మాట్లాడి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా సభా ప్రాంగణంలో ప్రధాన వేదిక, వివిఐపి వేదిక, కల్చరల్ వేదికల వద్ద ప్రధాని పర్యటన ముగిసే వరకు ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టేలా కార్యదర్శులను, కార్మికులను కేటాయించామన్నారు. చెత్త సేకరణకు డస్ట్ బిన్లు, డంపర్ బిన్లు, కాంపాక్టర్లను అందుబాటులో ఉంచామని తెలిపారు. అలాగే పార్కింగ్, ఇతర ప్రాంతాల్లో షుమారు 6 వందల మొబైల్ టాయ్ లెట్స్ ని ఏర్పాటు చేసి, వాటికి అవసరమైన నీటి వసతి కల్పనకు ఇంజినీరింగ్ అధికారులను



కేటాయించామని తెలిపారు. ప్రధాని పర్యటన విజయవంతంలో జిఎంసి సిబ్బంది తమకు కేటాయించిన విధులను శ్రద్ధగా నిర్వహించాలని, పనులనుం డిప్యూటీ కమిషనర్లు, విభాగాధిపతులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విధుల్లో ఉండే కార్మికులు, సిబ్బందికి ఆహారం, త్రాగునీటిని అందించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

# నగరాభివృద్ధిలో బిల్డర్స్ భాగస్వాములు కావాలి

## మేయర్‌ని కలిసిన నేరేడ్కో బిల్డింగ్ అసోసియేషన్

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్:**
గుంటూరు నగరాభివృద్ధిలో బిల్డర్స్ భాగస్వాములు కావాలని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలియచేశారు. గురువారం నగరంలోని నేరేడ్కో బిల్డింగ్ అసోసియేషన్ సభ్యులు మేయర్ ని నగర పాలక సంస్థలోని ఆయన ఛాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందజేసి, తదుపరి సమావేశం అయ్యి నగరంలో బిల్డర్స్ ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పై చర్చించారు. ఈ సందర్భంగా బిల్డర్స్ మాట్లాడుతూ బిల్డర్స్ ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి నగర పాలక సంస్థ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి సంయుక్త సమావేశం ఏర్పాటు చేసి బిల్డర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పై చర్చించాలన్నారు. అలాగే భవన నిర్మాణాలు పూర్తైన అనంతరం, నిబంధనలకు అనుగుణంగా నిర్మించిన నిర్మాణాలకు త్వరితగతిన యన్.ఓ.సి లను ఇచ్చి సదరు భవనాలకు మంచి నీటి కుళాయిల కనెక్షన్ లను ఇవ్వాలని కోరారు. అనంతరం గుంటూరు నగరానికి సంబంధించిన ఆధునీకరించిన మాస్టర్ ప్లాన్ ను ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అమరావతి రాజధానిలో భాగంగా గుంటూరు నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని,



నగరంలోని బిల్డర్స్ నిర్దేశిత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు చేపట్టాలన్నారు. క్షేత్ర స్తాయిలో బిల్డర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అధికారులు, బిల్డర్స్‌తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వాటి పరిష్కారానికి కృషి చేతామన్నారు. సమావేశంలో నెరెడ్కో ప్రెసిడెంట్ నాగవంశి, సెక్రటరీ శ్రీనాద్, ట్రెజరర్ అర్జున్ సాయి, కమిటీ సభ్యులు సాంబశివరావు, దుర్గా ప్రసాద్, శ్రీనివాస కుమార్, కొత్తమాస్ నందు, తిరుపతయ్య, వంశీ, శ్రీనివాస్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సింహాచలం మృతి చెందిన వారికి కోటి రూపాయలు పరిహారం కాంట్రాక్టరే చెల్లించాలి : జనచైతన్య వేదిక

**గుంటూరు మేజర్ న్యూస్ :**
ఏప్రిల్ 30వ తేదీన సింహాచలంలోని సింహాద్రి అప్పన్న సన్నదిలో గోడకూలి మరణించిన7 గురు కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయల చొప్పున పరిహారం కాంట్రాక్టర్ నుండే ఇప్పించాలని ,తద్వారా భవిష్యత్తులో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించేందుకు ఈ చర్య దోహదపడుతుందని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లం రెడ్డి లక్ష్మణరెడ్డి తెలిపారు. ఈనెల 1వ తేదీన గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో జరిగిన మీడియా సమావేశంలో జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ కాంట్రాక్టర్లు, అధికారులు, అధికార పార్టీల నేతల లాలూచి వ్యవహారాలతో నాణ్యత ప్రమాణాలు ఎప్పటికప్పుడు తగ్గుతూ వస్తున్నాయన్నారు. 12 అడుగుల ఎత్తు గల గోడను హడావుడిగా పర్యాటక అభివృద్ధి సంస్థ ఇంజనీర్లు నాసిరకంగా నిర్మించడం, ఎలాంటి బలమైన పునాదులు లేకుండా కాంక్రీట్ వాడకుండా, ప్లాస్టింగ్ చేయకుండా, సరిగ్గా క్యూరింగ్ చేయకుండా గోడ నిర్మాణం చేయడమే ఏడుగురు భక్తులు మరణానికి దారితీసిందని తెలిపారు. ఈ



ఘోరమైన దుర్ఘటనకు బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయాలని, సంబంధిత కాంట్రాక్టర్ ను అరెస్టు చేయాలని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. కాంట్రాక్టర్ నుండి కోటి రూపాయలు పరిహారంగా మరణించిన కుటుంబాలకు ఇప్పించడం ద్వారా భవిష్యత్తు లో ఇలాంటి నాణ్యత ప్రమాణాలు లేని నిర్మాణాలు జరగటానికి ఆస్కారం లేకుండా చూడాలని కోరారు.

# ఎండలు.. మల,మల.. చలివేంద్రాలేమో ఇలా!

**- పేరుకే చలివేంద్రాలు పట్టించుకునే నాధుడే లేడు.**
**- ఖాళీగా దర్శనమిస్తున్న చలివేంద్రాలు పట్టించుకోని మున్సిపల్ అధికారులు.**

సత్తెనపల్లి, మేజర్ న్యూస్: పట్టణంలో కూరగాయల మార్కెట్ దగ్గర ఉంచిన నిరుప యోగంగా ఉన్నాయి. మండుతున్న ఎండల్లో ప్రజల దాహార్తిని తీర్చడం కోసం ఏర్పాటు చేసిన చలివేంద్రాలు రోజులు తరబడి ఖాళీగా దర్శనమిస్తున్నాయి. పర్యవేక్షణ లోపంగానే కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఐదు కూలింగ్ క్యాన్లతో స్టార్ట్ అయిన మంచినీటి కేంద్రం రోజురోజుకు తగ్గుతూ ఇప్పుడు రెండు కూలింగ్ క్యాన్లకు చేరుకుందన్నారు. ప్రజల కోసం ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రాలు పనిచేసేలా చూడాల్సిన మున్సిపల్ అధికారులు ఎందుకు ఇలా మీన వేషాలు లెక్కిస్తున్నారాంటు పెదవి విరుస్తున్నారు. లక్షల్లో చలివేంద్రలు దక్కించుకున్న కాంట్రాక్టర్లు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అధికారులకే




తెలవాలంటున్నారు. స్థానికులు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజాధనం వృధా కాకుండా ఈ మండే ఎండల్లో మంచినీటి చలివేంద్రాలను ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా చూడాలంటున్నారు.

# రోడ్డు అద్దెకివ్వబడును




బొల్లాపల్లి మేజన్ న్యూస్ : బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామంలో రోడ్డు మీదకి అక్రమ కష్టాలు కట్టడమే కాకుండా రోడ్డు నాకు సంబంధించిన స్థలాలలో అక్రమ కట్టడాలు కట్టి రోడ్డు మీద వచ్చే పెద్ద వాహనాలకు ఇబ్బంది కలిగిస్తున్నారు. ఒక పెద్ద వాహనం వస్తే ఎదురుగా బైకు సైతం పక్కన ఉండవలసి వస్తుంది అని ప్రయాణికులు వాపోతున్నారు రోడ్డునక్రమించి వ్యాపారాలకు సంబంధించి ఉంచటమే కాకుండా రోడ్డుకిరువైపులా బైకులు ఉంచి ట్రాఫిక్ పైన ప్రజలకు అనేక కష్టాలు చూపిస్తున్నారు దుకాణదారులు రోడ్డు పక్కన దుకాణదారులు దుకాణానికి సంబంధించిన వ్యాపార నిమిత్తం వాడే బండ్లను రోడ్డు మీదకి ఉంచడం వల్ల అక్కడున్న ప్రజలు రోడ్డున అద్దెకిస్తున్నారా అని అడుగుతున్నారు దీనివలన అనేకమార్లు రవాణాకి ఇబ్బంది అవ్వటమే కాకుండా యాక్సిడెంట్లు అయిన దాఖలాలు కోకోలలో ఇప్పటికైనా అధికారులు కలు తెరిచి అక్రమ కట్నాలు తొలగించి రోడ్డుకు అంతరాయం కాకుండా ట్రాఫిక్ ను నియంత్రించాలని రోడ్డుకి అడ్డంగా ఉన్న బండ్లను దుకాణదారులు ఉంచుకునే బండ్లను తొలగించి ట్రాఫిక్ ఇబ్బందుల నుంచి ప్రజలకు విముక్తి కలిగించాలని ప్రజలు అధికారులు కోరుతున్నారు

# పులిచింతల నిర్వాసితులకు పట్టాలు

**- పంపిణీ చేసిన ఎమ్మెల్యే యరపతినేని**



**పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్:** పులిచింతల ప్రాజెక్టు ముంపు నిర్వాసితులకు పునరావాసం పేరుతో పిడుగురాళ్ల మండలంలోని న్యూ వెల్లంపల్లి, అయ్యప్ప నగర్ గ్రామాల నందు 64 మంది నిర్వాసితులకు నివాస పట్టాలను మంజూరు చేసి, రిజిస్ట్రేషన్ చేయించి గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు చేతుల మీదుగా గురువారం పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నిర్వాసితులకు రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేయడం జరిగింది. అలాగే పిడుగురాళ్ల పట్టణంలోని పాటిగుంతల నందు 11 మంది ముస్లీం కుటుంబాలకు, గతంలో కూల్చేసిన ఇళ్ల స్థానంలో హైకోర్టు ఆదేశాల మేరకు యరపతినేని శ్రీనివాసరావు చేతుల మీదుగా ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల తాహసిల్దార్ జె మధుబాబు, ఆయా గ్రామాలకు, పిడుగురాళ్ల పట్టణానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# సర్దార్ కాసు వెంగల్ రెడ్డి విగ్రహానికి నివాలి

**- నరసరావుపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**

**నరసరావుపేట మేజర్ న్యూస్:** పెద్దలు సర్దార్ కాసు వెంగల్ రెడ్డి యొక్క 45 వర్ధంతి పురస్కరించుకొని కాసు వెంగల్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించే కార్యక్రమంలో గోపిరెడ్డి శ్రీని వాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా ఈ నరసరావుపేట నియోజక వర్గానికి గుండెకాయ లాగా పని చేసి చిన్న స్థాయి కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ వాళ్లకు కావాల్సిన అన్ని రకాల పనుల విషయంలో కానీ ఉద్యోగాల విషయంలో కానీ ఏ విషయం లోనైనా అందరికీ అండగా ఇక్కడ నిలబడి అందరి కష్టసుఖాల్లో పాలు పంచుకొని నిలబడిన వ్యక్తి కాసు వెంగల్ రెడ్డి .అంతేకాక ఆయన జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ గా జిల్లా పరిషత్ చైర్మన్ గా మరియు శాసన మండల సభ్యునిగా అనేక పదవులు అలంకరించి ఉమ్మడి గుంటూరు జిల్లాకు ఎంతో పేరు ప్రఖ్యాతి తీసుకొచ్చిన వ్యక్తి కాసు వెంగళ రెడ్డి . ఆయనకి ఈరోజు నివాళులర్పించడం చాలా సంతోషకరమైన విషయం. అట్లానే ఆయన లెగిసిడిని కొనసాగించే కార్యక్రమం చేయడం కాసు వెంకట కృష్ణారెడ్డి కానీ కాసు మహేష్ రెడ్డి కానీ అందరూ కూడా



ఆయన అడుగుజాడల్లో నడుస్తూ అట్లానే కాసు బ్రహ్మానంద రెడ్డి ఆయన సోదరుడు ముఖ్యమంత్రిగా చేయటం ఈ నియోజకవర్గానికి ఎన్నో గొప్ప పనులు చేయడం. అట్లానే ఇంకా ఎన్నో మంచి కార్యక్రమాలు చేసి మరి ఎంతోమంది ఇక్కడున్న గ్రామాల వరకు కూడా నిత్యం అందుబాటులో ఉంటూ బ్రహ్మాండంగా కూడా పరిపాలించిన వ్యక్తి కనుక అందుకు ఖచ్చితంగా ఆయన నివాళులు అర్పించడం మంచి పద్ధతి అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భారత కీర్తి కిరీటి "వీరాస్వామి"

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:**
సామాజిక సేవా రంగంలో విశేషమైన సేవలు అందించినందుకు గాను పట్టణానికి చెందిన గంజి వీరా స్వామికి విశాఖపట్నంలోని తెలుగు వెలుగు సాహిత వేదిక అనే స్వచ్ఛంద సంస్థ భారత కీర్తి కిరీటి అవార్డుతో ఘనంగా సత్కరించింది. వీరా స్వామి 24 ఏళ్లుగా సమాజ సేవ చేస్తుండటం గొప్ప విషయం




కొనియాడారు. వీరాస్వామి మాట్లాడుతూ.. తను నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలన్నిటికీ తన తల్లిదండ్రులు స్ఫూర్తి అని, తల్లిదండ్రులను ప్రతి ఒక్కరు బాగా చూసుకోవాలని సూచించారు. తనను ప్రోత్సహిస్తున్న ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## నరసరావుపేటలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం పాల్గొన్న ఎమ్మెల్యే డా. అరవింద బాబు



నరసరావుపేట మేజర్ న్యూస్: నరసరావుపేట పట్టణంలో 1 వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పలు వార్డులలో పర్యటించి నరసరావుపేట శాసనసభ్యులు డా. చదలవాడ అరవింద బాబు పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ అందించారు ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతలు కార్యకర్తలు సంబంధిత అధికారులు పాల్గొన్నారుబి

## కార్మికుల కష్టానికి ఫలితమే మేడే

ఈపూరు మేజర్ న్యూస్:-వామపక్షాలు, వివిధ యూనియన్ల ఆధ్వర్యంలో



ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని కార్మికులు, శ్రామికులు గురువారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎర్రజెండాను ఆవిష్కరించారు. మండలవ్యాప్తంగా వాడవాడలా అరుణ పతాకం రెపరెపలాడింది. కార్మికులు ఎర్రజెండాలు చేత పట్టి ఎక్కడికక్కడ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ దండుగా కదిలారు. కార్మికుల హక్కుల కొరకు చేసిన పోరాటాలు చిరస్థాయికి నిలిచిపోతా యని మేడే పండుగ జరుపుకోవడం వారు పడ్డ కష్టానికి ప్రతిఫలమన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు శ్రామికులు సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యరపతినేని

**పిడుగురాళ్ళ, మేజర్ న్యూస్:**



గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ళ పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను గురజాల శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు గురువారం పంపిణీ చేశారు. పిడుగురాళ్ళ పట్టణంలోని 11వ వార్డుకు చెందిన వివిధ రకాల పింఛను దారులకు యరపతినేని పింఛన్లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ళ మున్సిపల్ కమిషనర్ పర్వతనేని శ్రీధర్, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు, పిడుగురాళ్ళ పట్టణంలో వివిధ హోదాల్లోని కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఏపీ చరిత్రలో మే2వ నుంచి సువర్ణ అధ్యయనానికి నాంది పడింది

**వైసీపీ అధికార అరాచక పాలన నుంచి ఏపీ అభివృద్ధి వైపు పరుగులు తీస్తోంది**

**బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ**



గుంటూరు మేజర్ న్యూస్ : దేశ ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి పనుల పునః ప్రారంభ కార్యక్రమంలో లక్షకోట్ల పనులకు శ్రీకారం చుట్టనున్నారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ పేర్కొన్నారు. చంద్రమౌళి నగర్ లోని బిజెపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ మధ్యాహ్నం 3గంటలకు రాజధాని వస్తారు తర్వాత మోడీ స్వయంగా సందేశం వినిపిస్తారని దానికి రాష్ట్ర ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏపీ అభివృద్ధి దిశగా పరుగులు తీస్తున్నది. ఏపీ చరిత్రలో మే2వ తేదీ నుంచి సువర్ణ అధ్యయనానికి తెరతీయ నుంది .అమరావతి రాజధాని వైసీపీ అధికార అరాచక పాలన నుంచి అభివృద్ధి వైపు పరుగులు తీయనుందని తెలిపారు. జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ మన ప్రియతమ ప్రధాని నరేంద్రమోడీ రేపు అమరా వతి పనుల పునః ప్రారంభ కార్యక్రమానికి విచ్చేయుచున్న సందర్భంగా వారికి ఘన స్వాగతం పలకాలని కోరారు.

కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో డబుల్ ఇంజన్ సర్కార్ అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది. సుమారు లక్షల కోట్లకు పైగా అమరావతి పనుల పునః ప్రారంభం చేయనున్నారు. రేపు అమరావతిలో జరగబోవు ప్రధానమంత్రి సభకు పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు అభిమానులు విచ్చేసి కార్యక్ర మాన్ని విజయ వంతం చేయాలని కోరారు. ఈవిలేఖరుల సమావేశంలో జిల్లా ఇన్చార్జి తమనంపూడి రామకృష్ణారెడ్డి రాష్ట్ర పబ్లిసిటీ అండ్ లిటరేచర్ కన్వీనర్ పాలపాటి రవికుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శులు చరకా కుమార్ గౌడ్, వైవి సుబ్బారావు బిజెపి రాష్ట్ర మీడియా కోకన్వీనర్ వెంగలేటి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## భారత ప్రధాని నరేంద్రమోదీ పర్యటన విజయవంతం చేయాలి

**- ఏపీ అభివృద్ధే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల ధ్యేయం**

**- జనసేన పార్టీ నాయకులు తిరుమల శెట్టి కొండలరావు**

మంగళగిరి, మేజర్ న్యూస్: అమరావతి రాజధాని అభివృద్ధి పనుల పున ప్రారంభ కార్యక్రమం నిమిత్తం ఈనెల రెండవ తేదీ రాష్ట్రానికి విచ్చేయనున్న భారత ప్రధాని నరేంద్రమోదీ పర్యటనను విజయవంతం చేయాలని నియోజక వర్గ జనసేన పార్టీ నాయకులు తిరుమలశెట్టి కొండలరావు పిలుపునిచ్చారు. గురువారం ఆయన తన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. భారత ప్రధాని మోదీ ఈనెల 2వ తేదీ శుక్రవారం అమరావతి రాజధానిలో రూ.58 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకు స్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారని తెలిపారు.అదే విధంగా రోడ్లు, రైలు ప్రాజె క్టులను ప్రారంభించనున్నారన్నారు. రాజధాని అమరావతితోనే ఏపీ భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు అహర్నిశలు శ్రమిస్తున్నారని, కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన పది నెలల్లోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతున్నారన్నారు.

రాష్ట్రంలోని పేద ప్రజల కోసం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. పేదలకు పింఛన్లు, అన్న క్యాంటీన్లు, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించడంతోపాటు 16,347 ఉపాధ్యాయ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశారన్నారు. అన్నదాత సుఖీభవ , తల్లికి వందనం పథకాలు ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించడం అభినందనీయమన్నారు.



అన్నదాతలకు పెట్టుబడి సాయంగా ఏటా రూ.20వేల ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పిల్లలకు ఏటా రూ. 15వేలు అందించేందుకు నిర్ణయించడం హర్షణీయమన్నారు. మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. నియోజకవర్గంలో మూడు వేల మంది పేదలకు ఇటీవల తొలివిడుతగా నివేశన పట్టాలు పంపిణీ చేయడంతో పాటు నూతన వస్త్రాలను అందజే యడం చరిత్రలో మరువలేని విషయమని కొనియాడారు. నియోజకవర్గ పేద ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో రూ.134కోట్ల నిధులతో చిన కాకాని లో 100పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. నియోజకవర్గ కూటమి నేతలు సమన్వయంతో ముందుకు సాగుతూ రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కొండలరావు కోరారు.

# ప్రకృతి వ్యవసాయంలోకి రైతులను మార్చే దిశగా సిబ్బంది పని చేయాలి

**పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే.అమల కుమారి**

**నరసరావుపేట, మేజర్ న్యూస్:**

మనం ప్రతిరోజు తినే ఆహార పదార్థాలు, క్రిమిసంహారాల అవశేషా లతో విషతుల్యంగా మారుతున్నాయి, దీంతో ప్రజలు పలు రకాల రోగాల బారిన పడాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ నేపథ్యంలో రైతు సాధికార సంస్థ, ప్రజల భాగస్వామ్యంతో ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులను అందించే దిశగా ఆంధ్రప్రదేశ్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు శ్రేయస్సు కొరకు ప్రకృతి వ్యవసాయ విధానాన్ని రైతుల్లోకి తీసుకు వెళ్లేందుకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖలో భాగమైన ప్రకృతి వ్యవసాయ విభాగానికి పెద్దపీట వేశారని అన్నారు. బుధవారం పల్నాడు జిల్లాలోని బృందావనంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి సమీక్ష సమావేశం కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్టేట్ ఆఫీస్ తిమ్మాటిక్ లీడర్ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతన్నలందరూ తమ పొలంలో ఖరీఫ్ పంట వేసే ముందుగా భూమి ఖాళీగా ఉంచకుండా 30 రకాల విత్తనాలు బీజామృతంతో విత్తన శుద్ధి చేసి, పొలంలో చల్లాలని 45 రోజుల తర్వాత భూమిలో కలయ దున్నటం వలన ప్రధాన పంటకు కావలసిన సూక్ష్మ పోషకాలు అభివృద్ధి చెంది పంట ఆరోగ్యము, భూమి సారవంతం, పంట దిగుబడి కూడా పెరుగుతుందని, గ్రామాల్లోని రైతులకున్న మొత్తం విస్తీర్ణంలో ఈ సాగు విధానాన్ని పాటించే విధంగా సిబ్బంది పని చేయాలని తెలిపారు. పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే.అమల కుమారి మాట్లాడుతూ జిల్లాలోని 28 మండలాల్లో 222 వివో సంఘాల పరిధిలో 132 గ్రామపంచాయతీలో కొనసాగుతున్నటువంటి జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ విధానం కొనసాగుతుందని, 2025-26 సంవత్సరంలో 82,619.54 ఎకరాల విస్తీర్ణంలో టార్గెట్ పెట్టుకోవడం జరిగిందని, (నేషనల్ మిషన్ న్యాచురల్ ఫార్మింగ్ ) మిషన్ లో భాగంగా 80 గ్రామాల్లో రైతులతో ప్రకృతి వ్యవసాయ సాగు విధి విధానాలను కొనసాగించడం జరుగుతుందన్నారు . ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రతి గ్రామ సంఘం పరిధిలో ఎన్పీఎం షాపు ఉండే విధంగా సిబ్బంది చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం ప్రేమ్ రాజ్,జిల్లా ఎన్ ఎఫ్ ఏ లు సైదయ్య, నందకుమార్, అప్పలరాజు, సౌజన్య, భవాని రాజు, మేరీ, ఆయా యూనిట్ ఇన్చార్జులు, సిబ్బంది, పాల్గొన్నారు.



## అమరావతిలో మోడీ సభకు జగన్ దూరం..!

### కీలక నిర్ణయం తీసుకున్న వైకాపా అధినేత

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభం కోసం ప్రధాని మోడీ నేడు రాష్ట్రానికి వస్తున్నారు. అమరావతిలోని వెలగపూడి సచివాలయం వెనుక రాష్ట్ర ప్రభుత్వం ఇందు కోసం భారీ సభను ఏర్పాటు చేస్తోంది. దీనికి 5 లక్షల మంది ప్రజలు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈ సభకు హాజరు కావాలని ప్రోటోకాల్ ప్రకారం ప్రభుత్వం అందరికీ ఆహ్వానాలు పంపుతోంది. ఇందులో భాగంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు కూడా ఆహ్వానం పంపింది. అయితే ప్రధాని మోడీ సభకు హాజరయ్యే అంశంపై వైఎస్ జగన్ పార్టీ నేతలతో చర్చించినట్లు తెలుస్తోంది. ఇందులో సభకు వెళ్లకపోతేనే మంచిదనే అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. మోడీ సభకు ప్రభుత్వం ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానం పంపినా అధికారులతో దీన్ని పంపడంపై వైసీపీ ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. నిన్న ప్రోటోకాల్ అధికారులు జగన్ ఇంటికి వెళ్లి ఆయన సింహాచలం వెళ్లినట్లు తెలుసుకుని పీఏకు ఆహ్వానం ఇచ్చి వచ్చేశారు. గతంలో అమరావతి శంఖుస్థాపనకు అప్పటి మంత్రి రావెల కిషోర్ బాబుతో సీఎం చంద్రబాబు జగన్ కు ఆహ్వానం పంపారు. అప్పుడు కూడా జగన్ సభకు హాజరు కాలేదు. ఇప్పుడు కూడా ప్రధాని మోడీ సభకు హాజరు కాకూడదని జగన్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు వైసీపీ సాయంత్రానికి ప్రకటన చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఏకైక విపక్ష పార్టీ నేతగా ఉన్నప్పటికీ విపక్ష నేత హెూదా ఇవ్వకపోవడం, ఇప్పుడు అమరావతిలో ప్రధాని సభకు కూడా ఎమ్మెల్యే హెూదాలోనే తనను ఆహ్వానించడంపై అసంతృప్తిగా ఉన్న జగన్ ఈ సభకు దూరంగా ఉండిపోతున్నట్లు సమాచారం. మరోవైపు అధికారికంగా మోడీ సభకు రావాలని ఆహ్వానాలు పంపుతున్న ప్రభుత్వం ఈ తంతును మొక్కుబడిగా పూర్తి చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధాని మోడీ సభ ఏర్పాట్లపై మంత్రివర్గ ఉపసంఘాన్ని సైతం నియమించినప్పటికీ వీరు వీఐపీలను స్వయంగా ఆహ్వానించకపోవడం చర్చనీయాంశమవుతోంది. ఇప్పుడు ఇదే కారణంతో జగన్ మోడీ సభకు రావడం లేదని తెలుస్తోంది.

## పెమ్మసానితో డిఆర్ఎం మర్యాదపూర్వక భేటీ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు: "గతి – శక్తి పథకం కింద జరుగుతున్న ఆర్.ఓ.బి పనులు, అమృత్ భారత్ కింద జరుగుతున్న రైల్వే స్టేషన్ పనులు పూర్తిస్థాయి నాణ్యతతో ప్రజలకు అందించాలి." అని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు చెప్పారు. గుంటూరు రీజినల్ డిఆర్ఎం సుదేశ్న సేన్ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని తో ఆయన క్యాంపు కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పార్లమెంటు పరిధిలో జరుగుతున్న రైల్వే అభివృద్ధి పనులపై పెమ్మసాని వివరాలు అడిగారు. గతి శక్తి పథకం కింద జరుగుతున్న ఇన్నర్ రింగ్ రోడ్, పెదపలకలూరు, అలాగే అసంపూర్తిగా ఆగిన నందివెలుగు ఆర్ఓబి పనులు



తదితర వంతెనల పనులన్నీ త్వరగా ప్రారంభమయ్యేలా చూడాలని అన్నారు. అలాగే అమృత్ భారత్ కింద గుంటూరులో జరిగే రైల్వే స్టేషన్ పనులను గతంలో తాను పరిశీలించారని, నాసిరకంగా నిర్వహిస్తున్న ఆ పనులతో పూర్తి అసంతృప్తి చెందామని ఈ సందర్భంగా డిఆర్ఎం కి పెమ్మసాని వివరించారు. నాసిరకం పనులను జరగనివ్వకుండా పూర్తిస్థాయి నాణ్యత ప్రమాణాలతో కూడిన పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా డిఆర్ఎం మాట్లాడుతూ ఉత్తర భారత దేశంలో పలు ఆర్యుబీలపై షెడ్లు (రూఫ్ టాప్) ఏర్పాటు చేయడం వల్ల వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉంటుందన్నారు. గత నెల రోజులుగా గుంటూరులో తాను కూడా ఇదే సమస్యను గుర్తించానని, తక్షణమే పలు వంతెనలపై ఇలాంటి రూఫ్ టాప్ ఏర్పాటు చేయడం మంచిదని ఆమె ఈ సందర్భంగా కోరారు. అలాగే రైల్వే క్రాసింగ్ వద్ద బైక్ యాక్సిడెంట్లు పశువుల రాకపోకలు నివారించి ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా సహకారం అందించాలని కోరారు. ఆయా అంశాలను పూర్తిగా విన్న పెమ్మసాని సానుకూలంగా స్పందించారు. రైల్వే అధికారులకు ఎలాంటి సహకారం కావాలన్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందిస్తామని అన్నారు.

## క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు : ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

క్రీడలు వ్యాయామానికే కాదని కెరీర్ కు మార్గదర్శకంగా కూడా నిలుస్తాయని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గత ప్రభుత్వంలో సమ్మర్ కోచింగ్ క్యాంపులకు పే అండ్ ప్లే విధానాన్ని అమలు చేశారని, ప్రస్తుతం 20 రకాల ఈవెంట్లకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. గుంటూరులోని బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో సమ్మర్ కోచింగ్ క్యాంపును ఎమ్మెల్యే నసీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమ్మర్ కోచింగ్ క్యాంపు ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణతోపాటు క్రీడా నైపుణ్యం పెరుగుతుందని చెప్పారు. సీఎం చంద్రబాబు




నాయుడు ఆధ్వర్యంలో క్రీడా పాలసీ తీసుకొచ్చారని తెలిపారు. క్రీడా రంగలో నైపుణ్యం సాధించిన వారికి 3 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నారని చెప్పారు. బీఆర్ స్టేడియంలో సమ్మర్ క్యాంపు చేపట్టిన నిర్వాహకులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ అభినందనలు చెప్పారు. సమ్మర్ క్యాంపుల ద్వారా విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికి తీసే అవకాశం ఉంటుందని సూచించారు. ప్రతి సంవత్సరం ఈ సమ్మర్ క్యాంపులు ద్వారా ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారని, ఇప్పుడు కూడా విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం క్రీడలకు మూడు శాతం రిజర్వేషన్ కల్పించిందని తెలిపారు. ఇది దేశ చరిత్రలోనే ఒక గొప్ప అధ్యాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ డి ఓ నరసింహారెడ్డి, గుంటూరు డిస్టిక్ ఒలంపిక్ అసోసియేషన్ సభ్యులు వెంకటేశ్వర రెడ్డి, వేణుగోపాల్ రావు, కార్పొరేటర్ ఎల్లావుల అశోక్, మీ రావాలి, ఇద్రి సాయి, అఫ్రోజ్ ఖాన్, వెంకటేశ్వరరావు, యాజ్ తదితరులు పాల్గొన్నారు.











